# రక్తదానం అలవాటు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12: ప్రమాదాల సందర్భంగా అవసరమైన రక్తం లభించక ఎన్నో ప్రాణాలు పోతున్నాయని, వారి ప్రాణాలు కాపాడేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయటం అలవర్చుకోవాలని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య పేర్కొన్నారు. మండలంలోని కేతనకొండలోని ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల సెక్రటరీ ఎం మహేంద్రనాథ్ జన్మదినం సందర్భంగా మంగళవారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి విద్యార్థీ ఏడాదిలో మూడు సార్లు రక్తదానం చేయవచ్చుని, ఇది ఒక సామాజిక సేవగా భావించి అలవాటు చేసుకోవాలని, ఇలాచేస్తే ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను రక్షించినవారవుతారని సూచించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఉత్సాహంగా ముందుకు రావటాన్ని అభినందిస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ, హెచ్‌డిఎస్ బ్యాంక్ వైద్య సిబ్బంది పాల్గొనగా, 60 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.




రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య

# రక్తదానం.. ప్రాణదానంతో సమానం

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం):** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆర్కే ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య పేర్కొన్నారు. కళాశాల కార్యదర్శి ఎం.మహేంద్రనాథ్ జన్మదినం పురస్కరించుకుని కళాశాలలో 60 మంది విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్లబ్ పర్యవేక్షణలో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రామకృష్ణయ్య మాట్లాడుతూ రక్తం దానం చేయటం వల్ల మరొకరికి జీవితం ఇచ్చినట్లే అవుతుందన్నారు. రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలన్నారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్‌సొసైటీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



రక్తదాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

ఆంధ్రజ్యోతి
Wed, 13 December 2017
epaper.andhrajyothy.com//c/24569080

# ఆర్కె ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



రక్త దానం చేస్తున్న విద్యార్థులు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 12 (కెఎన్ఎన్): మండలంలోని కేతనకొండ గ్రామంలోని ఆర్కె ఇంజనీరింగ్‌కళాశాలలో రెడ్ క్రాస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌ల సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహించారు. కళాశాల సెక్రటరీ ఎం మహేంద్రనాథ్ జన్మదినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈశిబిరంలో 60 మంది విద్యార్థులు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ రామకృష్ణయ్య మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణదానం చేసిన వారు అవుతారని అన్నారు. కళాశాల ఏవో రంగయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ
Wed, 13 December 2017
epaper.prabhanews.com//c/24569270

# రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదానం చేస్తున్న విద్యార్థులు

**కేతనకొండ(ఇబ్రహీంపట్నం):** రక్తదానం ప్రాణదానంతో సమానమని ఆర్కే ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కె.రామకృష్ణయ్య అన్నారు. కేతనకొండ ఆర్కే ఇంజినీరింగ్ కళాశాలలో కరస్పాండెంట్ మహీంద్రనాథ్ జన్మదినం సందర్భంగా రెడ్‌క్రాస్ సొసైటీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ఏడాదికి రెండుసార్లు రక్తం దానం చేసి ఇతరుల ప్రాణాలు కాపాడవచ్చని సూచించారు. ఏఓ కస్తూరి రంగయ్య మాట్లాడుతూ ప్రమాదాల బారిన పడిన క్షతగాత్రులను రక్తదానంతో పునర్జన్మ ప్రసాదించిన వారవుతారని పేర్కొన్నారు. అనంతరం రెడ్‌క్రాస్ సిబ్బంది విద్యార్థుల నుంచి రక్తాన్ని సేకరించారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సాక్షి
Wed, 13 December 2017
epaper.sakshi.com//c/24568989